# దైవనిర్ణయం

రచన :
ఆచార్య నూతినారాయణయప్ప ఎమ్.ఎ.బి.యిడీ

మద్రాస్ మెయిల్ గూడూరు స్టేషన్ వదిలింది. అవతల ప్లాటు పారంపైకి జనం సర్దుకొంటున్నారు. ఇంతలో "మీరెంతదాకా వెళ్తున్నారూ?" అని ప్రక్కాయన ప్రశ్నించేడు. "తిరుపతి" యని ముక్త సరిగ సమాధానం ఇచ్చాడు సన్యాశిరావు. తిరిగి "ఎక్కడ నుండి వస్తున్నారు?" ఇంకో ప్రశ్న. "నేనెక్కడినుండి వస్తే వీడికెందుకు?" అని మనస్సులో అనుకొంటూ "విజయనగరంనుండి" అని జవాబిచ్చాడు. "సరే మ్రొక్కుందా?" అని మరో ప్రశ్న - 'ఆ', ఔను, "ఈసారి మాత్రం కొంచెం కోపం మేళవించింది "సమాధానములో - మనలో కొంతమందికి ఉన్న జబ్బే ఇది. పలకరించకపోయినా పని ఉన్నట్లు పలకరించడం - ప్రశ్నలు వేసి చంపడం - ఇంకానయం, ఇంతటితో వదలిపెట్టాడు - ఏ సి. ఐ. డి ఆఫీసరులాగో ఎంత వయస్సు - పెళ్ళి అయిందా - భార్య ఉందా- ఎంతమంది పిల్లలు - ఏమిటి ఉద్యోగం - ఎంత ఇస్తారు ఇత్యాది ప్రశ్నలతో చంపలేదు. అమ్మయ్య - నిట్టూర్చి ఎలాగో రేణిగుంట ప్యాసింజరులో కూలబడ్డాడు.

సన్యాశిరావు అప్పటి పరిస్థితి చూస్తే ఎంతటి వాడికైనా అనుమానం కలుగకమానదు. చినిగిన బట్టలు, మాసిన గెడ్డం పెరిగినజుట్టు, చేతి సంచి - ఇదీ అతని అవతారం. నిజానికి అతనిమీద అతనికే అసహ్యం వేస్తోంది. నిజంగా తిరుపతి యాత్రకు బయలు దేరాడా అంటే, లేదని చెప్పాలి. ఆ వెంకటేశ్వర స్వామి కరుణాకటాక్ష వీక్షణాలచే ఇలాదారి పట్టాడుగాని లేకుంటే ఈ పాటికి ఏ బిలాస పూరో - రాయపూరో - బరంపూరో - ఖరగ్‌పూర్ లోనో కాలం గడప వలసి వచ్చేది. ఇంటిలో పోరు ఇంతవరకు లాక్కొస్తుందంటే అతను మాత్రం కలగన్నాడా—

దైవికంగా అరాత్రి అనుకోకుండా దెబ్బలాట జరగడం, భోజనం చేస్తూ లేచిపోవటం - మారుమాట చెప్పకుండా అర్థరాత్రి తలుపు తీసి స్టేషన్‌కు పరుగెత్తడం - ప్లాటు ఫారం పై పడుక్కోవడం వైనం తెలియని తరుణంలో వాత్తేరు ప్యాసింజరులో జొరబడటం - మెయిల్ వేళదాకా గడసి సరాసరి ఇలాగ గూడూరు రావడం - టిక్కట్టు కలెక్టరు ఇక్కడ రెక్క పట్టుకు దింపడం - లీలగా కనిపించింది. ఇదంతా ఏడు కొండల వాని దయగాకపోతే వెళ్ళాం, వెళ్ళాం అంటూ ఆరేండ్లు పైగా కాలక్షేపం చేసిన తను ఇవాళ ఇలాగ ఈ తిరుపతికి ప్రయాణం చేయడం జరిగేదేనా - తను కష్టాలు పడ్డప్పుడల్లా "దేవుడు లేడు - ఉంటే ఇలాగవుతుందా" అనుకొన్న సందర్భాలు చాల ఉన్నాయి, ఇప్పుడు తను చాల పెద్ద తప్పు చేసినట్లు బాధ పడుతున్నాడు - అయినా ఆపద మొక్కుల వాని దర్శన భాగ్యంతో చిక్కులు వదులుతాయన్న ఆశ అమాంతంగా కలిగింది, ఎలాగో తిరుపతి చేరాడు - ఇంతలో దైవికంగా వాళ్ళ ఊరు వాడు, దగ్గరవాడు తటస్థపడ్డాడు. తను చేసిన పాపాలకు స్నేహితుడు వొద్దన్నా వినక కాలినడకనే కొండ ఎక్కాడు - కొండమీద తిరిగి కలుసుకొన్నారు స్నేహితులిద్దరూ - ఆ బజారులు - సత్రములు - కొండమీది ఆ మహాపట్నం

చూచి ఆశ్చర్య పోయారు - పేరుకు తగ్గట్టు ఉన్న సన్యాశిరావు మ్రొక్కు చెల్లించి మారి పోయేడు - ఏడుకొండలవానిని తనివి తీర దర్శించాడు - కొద్దిరోజున్నాక తిరుగు ప్రయాణం తలపెట్టాడు. కొండ దిగుతూ అక్కడ ఒక హోటల్‌లో తెలుగు పత్రిక చూచాడు -అమాంతంగా దృష్టి ఒక ఫోటో పైబడింది. అది తన ఫోటోయే-తీరా చూస్తే ఇంటిదగ్గరవాళ్ళు ఖంగారుపడి ప్రచురించారు. ఫోటో క్రింద ఇలా ఉంది. 'నీకోసం నీభార్య, పిల్లలు బెంగపెట్టుకొని భోజనం మానేశారు. ఎక్కడ ఉన్నదీ వెంటనే తెలియజేస్తే అవసరమైన డబ్బు పంపుతాము. వెంటనే రావలెను ఇట్లు నీ అన్న సింహాద్రి'' అని ఉంది. తన వాళ్ళంతా ఒక్కసారి జ్ఞాపకం వచ్చారు. పసివాడిలాగ బావురు మన్నాడు - స్నేహితుడోదార్చాడు. ఇంటిలో ఉన్నంతకాలం ఏదో దానికి కాల్చుకొని తినేవాళ్ళు - తను కనిపించక పోయేసరికి ఎందుకాగోల అన్నాడు - మనిషి లేనప్పుడే మనిషి విలువ బోధపడుతుందన్నాడు స్నేహితుడు. వెంటనే తన ఉనికి ఇంటికి టెలిగ్రాము ద్వారా తెలియజేసాడు. సాయంత్రానికల్లా కావలసినంత డబ్బు టెలిగ్రామ్ మణి ఆర్డరు ద్వారా వచ్చింది, ఏడుకొండలవాని కరుణకు కృతజ్ఞత తెలిపి, మిగిలిన యాత్రలు పూర్తి చేసికొంటూ స్నేహితునితో కలకత్తా మెయిల్‌లో స్వస్థానానికి బయలు దేరాడు. పూర్వమున్న కలతలుదీరి అన్నదమ్ముల సంసారాలు ప్రేమాను రాగములతో పెనవేసికొని పోయాయి. ఇదంతా ఆ వెంకటేశ్వర్లు చలవే అంటాడు, పేరుకుమాత్రం సన్యాశి రావు నిజమేనంటారా......


## *BANKING AT ITS BEST....*

- Pigmy (Daily Savings)
- Cumulative (Monthly Deposits)
- Investors Agency (Yearly Investment)
- Laxmi Cash Certificates
- Executor Trustee Service
- Syndicate Bank Cash Certificates
- Foreign Exchange Service
- Safe Deposit Vaults
- Industrial Finance Service
- Special Facilities for Students & Charitable Institutions
- All types of other banking business

**A FINE NETWORK OF 183 BRANCHES**

# SYNDICATE BANK

*Syndicate Bank in the Service of State and Society*

**THE CANARA INDUSTRIAL & BANKING SYNDICATE LIMITED.**